ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 114 ఆదివారం 15-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



రోడ్డు కబ్జాపై కాలనీవాసుల ఆందోళన..

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం.. కమిషనర్ పట్టించుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి...

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

మడికొండ హిల్స్ కాలనీలో బాలవికాస వాటర్ ప్లాంట్‌కు వెళ్లే రహదారి కబ్జా -- నాలుగు నెలల క్రితమే ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం అనే విమర్శలను వస్తున్నాయి. మడికొండ హిల్స్ కాలనీ వాసులు బాలవికాస సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌కు వెళ్లి మంచినీటిని తెచ్చుకోవడానికి ఉపయోగించే ప్రధాన రహదా రిని కొందరు వ్యక్తులు ఆక్రమిం చి, ఇరువైపులా ప్రహరీ గోడలు నిర్మించి రాకపోకలకు వీలు లేకుండా మూసివేయడమే కాకుండా,ఆక్రమించిన స్థలాన్ని ప్లాట్లుగా విభజించి ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తు న్నారనే ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. ఈ వ్యవహారంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ రహదారి కబ్జా విషయంపై సంబంధిత మున్సిపల్ అధికారులకు కాలనీవాసుల తరఫున సుమారు నాలుగు నెలల క్రితమే ఫిర్యాదు చేసిన ప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. రోడ్డును ఆక్రమించి గోడలతో మూసివేయడం వల్ల బాల వికాస వాటర్ ప్లాంట్‌కు వెళ్లి ఉచిత మంచినీటిని తెచ్చుకునే అవకాశం లేకుండా పోయిం దని,అంతేకాకుండా చుట్టు పక్కల ప్లాట్లలో నివసించే ప్రజల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా, రహదారిని కబ్జా చేసిన వ్యక్తులపై మడి కొండ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు సైతం నమోదైన విషయం గమనార్హం.

అయిన ప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఆక్రమణలను తొలగించక పోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.మరో ముఖ్యమైన విషయం ఏమి టంటే, ఈ రహదారి మీదుగా గృహ అవసరాల కోసం విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ లైన్లతో కూడిన స్తంభాలు కూడా ఉన్నాయి. అటువంటి ప్రజా వినియోగ రహదారిని ఇరువైపులా ప్రహరీ గోడలు నిర్మించి మూసివేయడం వల్ల ప్రజల రాకపోకలకే కాకుండా, విద్యుత్ సరఫరా లైన్ల నిర్వహణ, మరమ్మతుల విషయంలో కూడా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ అంశాన్ని సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలి.ప్రజలకు ఉ పయో గపడాల్సిన రహదారులను పరిరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది. నాలుగు నెలలుగా ఫిర్యాదును పట్టించుకోకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి రహదారి ఆక్రమణపై సమగ్ర విచారణ చేపట్టాలని, అక్రమంగా నిర్మించిన గోడలను తొలగించి, బాలవికాస సంస్థ అందిస్తున్న ఉచిత మంచినీటి సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకునేలా రహదారిని వెంటనే అందు బాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆక్రమిత స్థలాన్ని ప్లాట్లుగా విభజించి విక్రయించే ప్రయత్నాలపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లేనిపక్షంలో కాలనీవాసులం దరితో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమా లు చేపడతామని హెచ్చరిస్తు న్నారు.ప్రజా రహదారులను కాపాడటం అధికారుల బాధ్యత. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదు.

తక్షణమే రోడ్డు కబ్జాను తొలగించి, ప్రజలకు రహదారి సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మడికొండ హిల్స్ కాలనీవా సులు మున్సిపల్ ఉన్నతాధికా రులను డిమాండ్ చేస్తున్నారు. గత 20 సంవత్స రాలుగా బాలవికాస సంస్థ వారు ప్రజలకు ఉచితంగా మంచి నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌కు మడికొండలోని వివిధ కాలనీల ప్రజలు ఇదే రహదారి గుండా వెళ్లి క్యాన్లలో మంచి నీటిని తీసుకువచ్చేవారు. దశాబ్దాలుగా ప్రజల మంచినీటి అవసరాలకు ఉపయోగపడు తున్న ఈ రహదారిని కొందరు వ్యక్తులు ఆక్రమించి, గోడలు నిర్మించి మూసివేయడం వల్ల మడికొండలోని పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు ఇన్నేళ్లుగా ఉపయోగపడు తున్న రహదారిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించ డం ఎంతవరకు సమంజసమ ని కాలనీవాసులు ప్రశ్నిస్తు న్నారు.

వేయి స్తంభాల దేవాలయంలో వైభవోపేతంగా కార్తీక మాస ఉత్సవాలు..

రెండవ శనివారం కావడంతో వేలాదిగా తరలివచ్చిన భక్తజనం..

హైకోర్టు మాజీ రిటైర్డ్ జస్టిస్ చీఫ్ కమిషనర్ తిరుమల దేవి ప్రత్యేక పూజలు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీకమాస ఉత్సవములు వైభవోపేతంగా జరుగుచు న్నాయి.రెండవ శనివారం సెలవు దినం సందర్భంగా వేలాది మంది భక్తులు సోలా పూర్,నాందేడ్ తూర్పుగోదావరి చత్తీస్గడ్ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు స్వామి వారి దర్శనానికి రావడం విశేషం..... భక్తులందరూ కూడా క్యూలైన్స్ లో తమ ఆధ్యాత్మిక భావాన్ని ప్రదర్శిస్తూ... ఓం రుద్రేశ్వరాయ అంటూ శివనామ స్మరణ చేస్తూ.. స్వామివారిని దర్శించుకొని రుద్రభిషేకాలు నిర్వర్తించుకోవడం జరిగినది. కార్తీక మాసం చాలా పవిత్ర మైన మాసం శివ విష్ణు బేదం లేనిమాసం ఈ కార్తీకమాసంలో దేవాలయ ప్రాంగణంలో మహి ళలందరూ దేవతావృక్షాలైన తులసి,రావి ఉసిరిక మారేడు వృక్షముల కింద దీపాలు వెలిగించుకోవడం పూజలు నిర్వహించుకోవడం జరిగినది. శనివారం దేవాలయాన్ని హైకోర్టు మాజీ రిటైర్డ్ జస్టిస్ చీఫ్ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ కమిషన్ తిరుమల దేవి. స్వామివారిని దర్శించుకుని అభిషేకించు కొన్నారు. వారికి ఆలయ నాట్యం మండపంలో తీర్థ ప్రసాదాలు అందించి శేష వస్త్రాలు బహూకరించడం జరిగినది. వారి వెంట ఏ సి డి పి ఓ సిందు రాణి మరియు ఎఫ్ఆర్ఓ రవికృష్ణ మరియు కోర్ట్ సిబ్బంది ఉన్నారు. వారిని ఆలయ సాంప్రదాయాలతో స్వాగతించిన వారిలో ఆలయ సిబ్బంది మధుకర్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఉన్నారు.

పెద్దపల్లిలో ఘనంగా మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

మహిళలకు సువర్ణావకాశం.. 22న భారీ ఉద్యోగ మేళా!

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సురక్ష మ్యాన్‌పవర్ సర్వీసెస్ మరియు ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 22-11-2026, ఆదివారం రోజున పెద్దపల్లిలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఈరోజు (14-11-2026) పెద్దపల్లి జిల్లా బీసీజేసీ చైర్మన్ దాసరి ఉష ఆవిష్కరించారు, ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని కొంగరకలాన్ ప్రాంతంలో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాబ్ మేళా వివరాలు:

తేదీ: 22-11-2026, ఆదివారం వేదిక: సింధూర ఐటీఐ కాలేజ్, శాంతినగర్, పెద్దపల్లి.- విద్యార్హత: SSC, ఇంటర్, ITI, డిప్లొమా, డిగ్రీ, దీ.ువఎిష్ట పూర్తి చేసిన మహిళలు.

వయస్సు: 18 నుండి 45 సంవత్సరాలు.

వేతన వివరాలు:

గ్రాస్ జీతం: రూ. 21,851/-

- చేతికి వచ్చే జీతం: రూ. 17,650/-

ప్రత్యేక సౌకర్యాలు:- హైదరాబాద్‌లో ఎక్కడి నుంచైనా ఉచిత



ూజ బస్ సౌకర్యం.

రెండు పూటలా భోజన సౌకర్యం.- EPF మరియు ESI సౌకర్యాలు.

ఉద్యోగాల పట్ల ఆసక్తి ఉన్న మహిళలు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు 9240954734 నంబర్‌ను సంప్రదించవచ్చు. రిజిస్ట్రేషన్ సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లింక్:

https://in.bigin.online/org60094690728/forms/dasari-usha

మహిళలు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని దాసరి ఉష పిలుపునిచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కొత్త పెన్షన్ పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

అభివృద్ధి,సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా వచ్చిన పెన్షన్ పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందజేస్తున్నాం అని , కొత్త పెన్షన్ లు పూర్తి అయిన తరువాత ఎలక్షన్ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందజేసే బాధ్యత మన ప్రభుత్వానిది, మీ విజ్ఞన్నది అని...ఈ నెల 19 వ తేదీన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నూతన చేయూత పెన్షన్ డబ్బులను లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తుంది అన్నారు. ఈ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ రమేష్ , మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిఆర్డిఏ పిడి రవీందర్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, కౌన్సిలర్ టి కే ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్ , భాస్కర్ రెడ్డి , కల్లపల్లి జానీ, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అభ్యాస హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

నేటి బాలలే రేపటి దేశ నిర్మాతలు : మీర్జా అఖిల్ ఉల్లా బెగ్

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట నవంబర్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43 డివిజన్ గణేష్ నగర్ లోని అభ్యాస హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ మాట్లాడుతూ సమాజానికి కావలసిన అభివృద్ధి దేశానిర్మాణం అంత విద్యార్థుల మీద ఆధారపడి ఉందని దానికి అనుగుణంగా అభ్యాస హై స్కూల్

దేశానిర్మాణం లో అవసరమయ్యే విద్యార్థులను తయారు చేస్తుందని అని అంటూ జవహర్ లాల్ నెహ్రూ దేశసమాజ నిర్మాణం లో చేసిన సేవ అద్భుతమని కొనియాడారు బాలల దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఓటు హక్కు విలువలు తెలిసేలా పాఠశాలలో ఓటు వినియోగించే విధానం తెలియజేస్తూ దేశానికి రాష్ట్రానికి ఎలాంటి నాయకులు అవసరం విద్యార్థి దశ నుండే అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.. వివిధ పార్టీల నుండి వివిధ నాయకులు ఎలాంటి వాగ్దానాలు చేస్తారో ఓటువేసి గెలిపించే విధానం ఎలా ఉంటుందో తెలియజేయడం స్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటువేసే విధానం లో తెలియజేశారు

ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ అభ్యాస హై స్కూల్ లో



ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రతీ విద్యార్థి దేశ ప్రగతి లో భాగస్వాములను తయారు చేస్తుందని అని అన్నారు.. ఓటు విధానం లో అవగాహన కల్పించడం ఒక అద్భుతం అని అన్నారు నాయకులుగా ఓటర్స్ అభ్యాస హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.. అనంతరం బాల నెహ్రూ వేషధారణలు అలరించాయి బహుమతి ప్రదానం అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో గౌరవ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలి..

వరంగల్ ఎంపీ.. డాక్టర్ కడియం కావ్య



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వినికిడి లోపంతో బాధపడు తున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపు నిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సేవకా రీజెన్సీ, రాయల్ డెక్కన్ హోటల్స్‌లో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఈఎన్‌టీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో, ఏవోఐ తెలంగాణ సహకా రంతో నిర్వహించిన 'సి ఐ ఫ్రంటియర్స్--2026' సదస్సుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ వైద్య రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు, నిపుణులు ఇక్కడ ఉండటం గర్వకారణ మన్నారు. సీనియర్ వైద్యుల అనుభవం, మార్గదర్శకత్వం యువ వైద్యులకు ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక వ్యాధులకు లక్షణాల ఆధారం గా చికిత్స అందిస్తున్నప్పటికీ, వ్యాధి అసలు కారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా వైద్య పరిశోధ నలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పేషెంట్‌కు తాత్కాలిక ఉపశ మనం కల్పించడమే కాకుండా, పూర్తి ఆరోగ్యాన్ని అందించే చికిత్సా విధానాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పర్యావరణ కాలుష్యం, ఆహార కల్తీ, ప్లాస్టిక్ వినియోగం, మైక్రోప్లాస్టిక్స్ వంటి అంశాలు ప్రజారోగ్యంపై చూపుతున్న ప్రభావాలపై కూడా వైద్యులు పరిశోధనలు చేయాలని సూచించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని, ఇందు కోసం ప్రభుత్వ వైద్య వ్యవస్థ లో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్ర మాలు క్షేత్రస్థాయిలో సమర్థ వంతంగా అమలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. క్యాన్సర్ ముదిరిన తర్వాత చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, దీనివల్ల బాధిత కుటుంబాలతో పాటు ప్రభుత్వంపైనా ఆర్థిక భారం పడుతుందన్నారు. అదే వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని వివరించారు. పార్లమెంటరీ స్థాయి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిటీలో సభ్యురాలిగా ఉ న్న తాను ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావి స్తున్నానని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పేరుకే పరిమితం కాకుండా, ప్రజలకు వాస్తవంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల్లోనూ గొంతు క్యాన్సర్ వంటి వ్యాధులు కనిపిస్తున్న నేపథ్యంలో, క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు పరీక్షలు, నివారణ చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని కోరారు. కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ఖరీదైనదని పేర్కొన్న ఎంపీ.. ప్రస్తుతం ప్రైవేటు వైద్య రంగంలో ఈ చికిత్సకు సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనూ ఒక కేసుకు సుమారు రూ. 6 లక్షల వ్యయం అవుతోందని తెలిపారు. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఈ చికిత్స ఎంతో ప్రయోజనకర మని, అయితే ఆర్థిక పరిస్థి తుల కారణంగా ఏ ఒక్కరూ ఈ అవకాశాన్ని కోల్పోకూడద న్నారు. భవిష్యత్తులో ఈ చికిత్స ఖర్చు మరింత తగ్గి, ప్రభుత్వానికి ఆర్థిక భారం కాకుండా, పేద కుటుంబాలకు సైతం సులభంగా అందుబాటు లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఫౌండేషన్ ప్రతినిధుల ను, ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సుదీప్, డాక్టర్ ద్వారక నాథ్, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ రణవీర్ సింగ్, డాక్టర్ ఏకనాథం తదితరులను పాల్గొన్నారు.

ఏనుగు రవీందర్ రెడ్డికి ఎర్రోళ్ల యాదవరావు ఘన సన్మానం



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలానికి చెందిన ఎంఆర్పీఎస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవరావు శనివారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. లండన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మాదిగ సామాజిక వర్గ అభ్యున్నతితో పాటు పేదల సంక్షేమం కోసం ఎర్రోళ్ల యాదవరావు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవతో పాటు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో బీఎస్పీ సమావేశం..



తిరుపతి, ప్రత్యక్ష సాక్షి-- మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి బెల్లంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల మరియు బూత్ సెక్టార్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాకాం శ్రీనివాస్. వహించగా పెద్దపెల్లి పార్లమెంటు ఇంచార్జి కాదని రవీందర్. మరియు వరంగల్ జోనల్ ఇన్చార్జి వరికిల్లా మల్లేష్, వారు మాట్లాడుతూ దేశంలో దళిత బహుజనులపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు, ప్రభుత్వాలు పాలకులు దళితుల పైన బహుజనుల, పైన మహిళ, పైన కపట ప్రేమ చూపిస్తూ మరోవైపు మోసం చేస్తున్నారన్నారు, వారిపై హత్యలు, మానభంగాలు, లైంగిక, వేధింపులు, జరిగిన ఏమాత్రం పట్టించు కొని పాపాన పోలేదన్నారు, ఇప్పటికైనా బహుజనుల పైన శ్రద్ధ చూపాలని వారిపై జరుగుతున్న దాడులు లైంక, వేధింపులు హత్యలు, జరగకుండా కఠినమైన చట్టాలు, తెచ్చి వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, దళితులకు సంక్షేమ పథకాలు, అమలు చేయాలని వారికి ఉపాధి, కల్పించాలని రవీందర్ కోరారు.

గతంలో మాయవతి ఉత్తరప్రదేశ్, యుపి, ప్రభుత్వం ఉన్న సందర్భంలో దళితులకే కాకుండా అనగారి వర్గాల కులాలు మతాలకు అతీతంగా న్యాయమైన చట్టాలు తెచ్చి అన్ని విధాల ఆ ప్రభుత్వం ఆనాడు బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ ఆదుకున్నదని కొనియాడారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపైన వివక్ష చూపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు దళితులను ఆదుకుంటామని దళితుల ప్రత్యేకమైన చట్టాలు, తెస్తామని దళితులకు ఉపాధి, కల్పిస్తామని దళితులకు ప్రతి ఒక్క పేదవాడికి భూమిస్తామని, ఇల్లు, లేని వారికి ఇళ్ల స్థలాలు, ఇస్తామని ఇందిరమ్మ గృహ, నిర్మాణాలు కట్టిస్తామని ఆనాడు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. బహుజనులు తమ హక్కుల కోసం, హక్కులు సాధించేంతవరకు ఉ ద్యమించాలని పిలుపునిచ్చారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాసిన రాజ్యాంగాన్ని, తుంగలో తొక్కారన్నారు పాలకులు ఇప్పటికైనా నిష్పక్షపాతం విడనాడి దళితుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు భోగిని సంతోష్, శంకరయ్య, ప్రవళిక, లక్ష్మి, రాజేశ్వరి, కళాదేవి, రమ, రాజేశ్వరి, రాజు, రాజక్క, మల్లక్క, నారాయణ, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, గుమాస బ్రహ్మానందం, శ్రీనివాస్, శంకర్, లక్ష్మణ్, రవి, పలువురు పాల్గొన్నారు,

గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : సర్పంచ్ సంధ్య బానేష్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంజపడుగు సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, గుంజపడుగు గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒకరు సహాయ సహకారాలు అందించాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమం ప్రతిరోజు ఉంటుందన్నారు. విద్యార్థులు ప ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. విద్యార్థులు మన గ్రామాన్ని అన్ని రకాలుగా పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మీ



తల్లిదండ్రులతో చెప్పి మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మి సదానందం, దొడ్డిపట్ల శంకర్, భోగె రాజేశ్వరి, పాదుల సుజాత, దేవరకొండ పోచం, బోగె మల్లేష్, దేవుళ్ళ విజయ్,అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిచర్లలో ఘనంగా బాలల దినోత్సవం

సర్పంచ్ బండి స్వామి చేతుల మీదుగా వాలీబాల్ అందజేత



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి బాలల హక్కులు, విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు సర్పంచ్ బండి స్వామి వాలీబాల్‌ను బహుమతిగా అందజేశారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు చల్ల మహేందర్, పమ్మడి నిరంజన్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది హజ్మత్ అలీ, రామిడి, శ్రీనివాస్, విద్యార్థులు, బాలబాలికలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లాహొహొమెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్‌లో శనివారం భారత తొలి ప్రధానమంత్రి, బాలల ప్రియతమ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, అజీమ్‌హొహొమహేష్ కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి నాయకులు అండి బాపూజీ సురేష్, జెట్టి లక్ష్మణ్ పులిమామిడి ప్రవీణ్ కుమార్ పిప్ప రాజేష్, జాకీర్ ఖమ్మం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కెర్ల శ్రీనివాస్ కుటుంబానికి ఏనుగు రవీందర్ రెడ్డి పరామర్శ.. ఆర్థిక సాయం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి కోటగిరి గ్రామంలో పర్యటించి, ఇటీవల మృతి చెందిన ఎక్కెర్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ మరణంతో బాధలో ఉన్న కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కీ.శే. ఎక్కెర్ల శ్రీనివాస్ (జననం: 13-10-1983, మరణం: 05-10-2026) కుటుంబానికి అండగా నిలుస్తూ, చిన్నపిల్లల పరిస్థితిని చూసి చలించిపోయిన ఏనుగు రవీందర్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, కోటగిరి గ్రామ



కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్, సోయల్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్ రెడ్డి..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు శ్రీనివాస్ (55) ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అక్టోబర్ 24, 2026న మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి శనివారం కోటగిరి గ్రామాన్ని సందర్శించి, బట్టు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా..! మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బట్టు శ్రీనివాస్ జననం 01-07-1971- మరణం 24-10-2026 మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ గంగాధర్ దేశాయ్, కోటగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్, కాంగ్రెస్ నాయకుడు సోయల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది : రామగుండం ఏసీపీ రమేష్

టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ యాజమాన్యం బాలల దినోత్సవ వేడుకలను మంథని లోని మహాలక్ష్మి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఏసీపీ మడత రమేష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో విద్య ఎంతో ముఖ్యమైనదని, విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని క్రమశిక్షణతో పెంచుతూ మంచి విద్యను అందించాలని సూచించారు. పిల్లలను కేవలం మార్కుల కే పరిమితం చేయకుండా, వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమాజం పట్ల బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల భవిష్యత్తు కోసం విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక



విలువలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను సమాజానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు, మంథని మున్సిపల్ చైర్మన్ పోద్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, జె ఎన్ టి యు ప్రొఫెసర్ రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో గుండు సుధారాణి

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఇన్నర్ వీల్ క్లబ్ సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యారాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం రోజున వరంగల్ బ్యాంక్ కాలనీ లోని ఇన్నర్ వీల్ క్లబ్ లో నిర్వహించిన లిగోల్డెన్ జూబ్లీ (స్వర్ణోత్సవాలు) ఉత్సవాలలో గుండు సుధారాణి పాల్గొని ప్రసంగించినారు.

ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ తో నాకు ఏనలేని అనుబంధం ఉన్నదని గతంలో నేను కూడా అధ్యక్షురాలిగా పనిచేశానని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా చేసిన తర్వాతనే తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, మున్సిపల్ కార్పొరేషన్లో ఫ్లోర్ లీడర్ గా, రాజ్యసభ సభ్యురాలుగా, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా, నగర మేయర్ గా చేశానని ప్రస్తుతం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్పర్సన్ గా చేస్తున్నానని తెలిపారు. ఈ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ఇన్నర్ వీల్ క్లబ్ పి డి సి లు సుమతి నాయుడు, డాక్టర్ కస్తూరి ప్రమీల, ఫౌండర్ మెంబర్ నేరెళ్ల శోభ, ప్రెసిడెంట్ రేణుక, సెక్రటరీ రవళి, ఫస్ట్ ప్రెసిడెంట్లు సునీత, సుజాత, లక్ష్మి గార్లతో పాటు క్లబ్ ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.


స్లిమ్‌గా..స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్రస్టెలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్



బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి.ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రోడ్డునే కబ్జా చేసిన ఘనులు... చింతకుంట వాసులు ఆవేదన...

అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా లేని ఫలితం.. తమ గోడు పట్టించుకునేదెవరంటున్న కాలనీవాసులు..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

కరీంనగర్ విలీన గ్రామాల్లో అసలేం జరుగుతోంది..? ప్రజా అవసరాలకు వినియోగించాల్సిర రోడ్లను కబ్జా చేసినా పట్టించుకునే వారే లేకుండా పోయారా..? పంచాయితీలుగా ఉన్నప్పుడు ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు బల్దియా అధికారులు చొరవ తీసుకునే అవకాశం లేదా..? దశాబ్దాలుగా ఉన్న రహదారిని కబ్జా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకునే వారు లేరా అన్న చర్చ సాగుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గతంలో ఇచ్చిన లేఖ ఆధారంగా జిల్లా అధికారయంత్రాంగంలో చలనం వచ్చినా శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎందుకు సాహసించడం లేదన్నదే అంతు చిక్కకుండా పోతోంది. ప్రజా అవసరాలకు ఉపయోగపడే రోడ్ల విషయంలో బండి సంజయ్ ఆదేశాలను అనుసరించి అధికారులు ముందుకు సాగకపోవడం ఏంటో యంత్రాంగానికే తెలియాలి.

కోర్టు వ్యవహారం.. చింతకుంట గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు రోడ్డు దురాక్రమణకు గురైందని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పుడు ఎంపీగా ఉన్న బండి సంజయ్ ని కలిసి కూడా స్థానికులు విన్నవించుకున్నారు. దీంతో ఆయన జిల్లా కలెక్టర్ కు లేఖ రాయడం అప్పటి అధికారులు హుటాహుటిన ఆక్రమణ చేసిన ప్రాంతాన్ని పరిశీలించి గోడలను తొలగించారు. వెంటనే పంచాయితీ పాలకవర్గం కూడా సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసి అప్పుడే రోడ్డు కూడా వేశారు. అయితే తిరిగి సీసీ రోడ్డును కూడా ఆక్రమించి రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్స్ క్రియేట్ చేసి కోర్డును ఆశ్రయించారు. ఈ కేసులో కొంతమంది కాలనీ వాసులతో పాటు గ్రామ పంచాయితీ కార్యదర్శిని కూడా ప్రతివాదిగా చేర్చారు. అయితే పంచాయితీ కార్యదర్శి కోర్టుకు ఇచ్చిన నివేదికలో అది రోడ్డేనని చాలా కాలంగా స్థానికులు ఈ రహదారి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. స్థానికుల అభ్యంతరాల మేరకు తాము స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దురాక్రమణ చేసిన వారికి నోటీసులు ఇచ్చినప్పుడు కోర్టులో దాఖలు చేసిన డాక్యూమెంట్లను ఇవ్వలేదని కూడా పంచాయితీ కార్యదర్శి ఆ నివేదికలో పేర్కొన్నారు. అయితే కోర్టుకు ఇరు పక్షాలు హాజరు కాకపోవడంతో ఈ కేసును గత ఏప్రిల్ నెలలో డిస్మిస్ చేసింది. ఆ తరువాత కూడా అధికారులు చొరవ తీసుకుని రోడ్డును పునరుద్దరించేందుకు చొరవ తీసుకోకపోవడం విస్మయానికి గురి చేస్తోంది.

వినతులు.. చింతకుంట రోడ్డకు సంబంధించిన విషయం ఇప్పుడు కోర్టు పరిధిలో కూడా లేనందున సదరు రోడ్డును పునరుద్దరించాలని



స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోకి చేరినందున స్థానికులు తిరిగి అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్, మేయర్, మునిసిపల్ కమిషనర్ లకు వినతి చేసి రోడ్డును పునరుద్దరించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. అయితే అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసినప్పుడు సానుకూల స్పందన కనిపిస్తున్నా... ప్రాక్టికల్ గా మాత్రం ఫలితం కనిపించడం లేదన్న ఆవేదన వ్యక్తం అవుతోంది. ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ల కారణంగానే మునిసిపల్ అధికార యంత్రాంగం రోడ్డును పునరుద్దరించేందుకు ముందుకు రావడం లేదన్న చర్చ స్థానికంగా సాగుతోంది. ప్రజా అవసరాల విషయంలో కూడా మీనామేషాలు లెక్కిస్తే ఎలా అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి రోడ్డును ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!



దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసేమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

కూచిరాజుపల్లిలో బెల్ట్ షాపులను నిషేధం విధించిన గ్రామ ప్రజలు



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజ్ పల్లిలో గ్రామ ప్రజలందరి సమక్షంలో శనివారం గ్రామ కమిటీ పెద్దలు, పార్టీలకు అతీతంగా ఏక పక్ష నిర్ణయం తీసుకొని వారి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించారు. గ్రామ కమిటీ తీర్మానం, నిబంధనకు కట్టుబడి ఎవ్వరు కూడా బెల్టు షాపులు నిర్వహించవద్దని వారు ఏకగ్రీవ తీర్మానం చేసి, మంథని ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం కూడా అందజేసి సహకారం అందించాల్సిందిగా ఎక్సైజ్ సిబ్బందిని వారు కోరారు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహించడం వల్ల ప్రజలు మద్యానికి బానిసై గ్రామంలో ఉన్న యువత, ప్రజలు, మహిళలు సైతం మద్యానికి బానిసై, విచక్షణ, ఆలోచన జ్ఞానాన్ని మరిచి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, పెడదారి పడుతున్నారని వారు అన్నారు. బెల్టు షాపుల్లో అమ్మే కల్తీ మద్యాన్ని సామాన్య ప్రజలు సేవించడం వల్ల వారి ఆరోగ్యం చెడిపోతుందని, రోజంతా కూలి పని చేసుకొని సంపాదించిన డబ్బులను కుటుంబ పోషణకు వాడకుండా, తాగుడుకు ఖర్చు పెడుతూ ఆర్థికంగా సైతం నష్టపోతున్నారని వారు అన్నారు.

గ్రామంలో ముఖ్యంగా ఈ బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల మద్యం రాత్రి, పగలు తేడా లేకుండా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడంతో విపరీతంగా మద్యం తాగుతూ కుటుంబాల్లో గొడవలకు కూడా దారి తీస్తున్నాయి. ఈ సమస్యలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాపులను సహించే ప్రసక్తి లేదన్నారు. గ్రామ కమిటీ నిబంధనలు అతిక్రమించి గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో, మద్యం షాపుల దగ్గర వెళ్లి మద్యం సేవించిన ఎడల వారిపై లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ కమిటీ తీర్మానం చేశారు. ఆ జరిమానా డబ్బులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి చట్టరీత్యా చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని గ్రామ ప్రజలందరూ హెచ్చరించారు. కావున గ్రామ ప్రజలందరి మేలు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన నిర్ణయానికి ప్రజలందరూ ఈ నిబంధనలకు కట్టుబడి సహకరించాలని గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి రాజయ్య సభ్యులు కామణి రమేష్, మాదేశి శ్రావణ్ కుమార్, అంబటి నర్సింగ్, మిట్టపల్లి కిషోర్, నాగేల్లి జానీ, దూడపాక శ్రీధర్, నక్క వివేక్, అంబటి కొమురయ్య, అంబటి సదానందం, లోడీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ మాదేశి పద్మ, యూత్ సభ్యులు అంబటి సాయి, దాసరి కుమార్, కామణి వెంకటేష్, వేముల మధు, కామణి పవన్, మాదేశి మహేష్ కుమార్ మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు..



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతిని ఘనంగా నిర్వహించిన హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గ 137వ జయంతిని పురస్కరిం చుకుని,శనివారం హనుమ కొండ మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎండి అయ్యూబ్ అధ్యక్షతన హనుమకొండ డిసిసి ఆఫీస్ లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకు లు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆధునిక భారత దేశ నిర్మాతగా, ప్రజాస్వామ్య పరిరక్షణకు మరియు దేశ ప్రగతికి పండిట్ నెహ్రూ చేసిన అవిరళ కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హనుమకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, తాజా మాజీ కార్పొరేటర్ లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయ్ శ్రీ రజాలి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 30 డివిజన్ అధ్యక్షులు తోట రాజ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ, మీడియా కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆరూరి సాంబయ్య, ఐదవ డివిజన్ అధ్యక్షురాలు అరుణ, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, మరియు టిపిసిసి సభ్యులు, హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్య క్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం కన్నాల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో బాల గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని, దీనిని గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని నిరోధించాలని ప్రజలను కోరారు. అలాగే, పిల్లల ఎదుగుదలకు తోడ్పడే పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి, పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఆశా వర్కర్లకు సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, ముసుకుల కృష్ణవేణి, చంద్ర, పద్మ, రామగిరి సంపత్, పంచాయతీ కార్యదర్శి కేశెట్టి మధుకర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా గ్రూపు సభ్యులు, గ్రామస్తులు సుధాకర్, సదయ్య, రాములు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాపూజీ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు..



ఎమ్. లక్ష్మి – ప్రత్యక్ష సాక్షి, (కూకట్‌పల్లి)

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్టలోని బాపూజీ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లల పట్ల నెహ్రూ కి ఉన్న అపారమైన ప్రేమకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. యూకేజీ బాల బాలికలు చేసిన నృత్యాలు తల్లిదండ్రులను అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం తరపున ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు బాల బాలికలను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పట్టణంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం వివిధ ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు. వివిధ కళా సాంస్కృతిక ప్రదర్శనలతో చిన్నారులు అలరించగా, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు ఉల్లాసభరితంగా సాగాయి. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈదునూరి సారంగరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సూచించారు. తోటి వారితో స్నేహభావంతో మెలుగుతూ, పెద్దల పట్ల గౌరవం, గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలని తెలిపారు. అలాగే దైవభక్తి, నైతిక విలువలను జీవితంలో భాగంగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం..




శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

ఎల్లారెడ్డిపేట లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో శనివారం కెటిఆర్ ను కలిశారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని కేటీఆర్ ఆహ్వాన పత్రిక అందించి, శాలువాతో సత్కరించారు. ఈ నెల 19 నుంచి 24 వరకు జరిగే భక్తోత్సవాలు వైభవంగా జరపాలని కేటిఆర్ సూచించారు.

కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చల్మెడ..

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్తీక వనమహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య సోదరులతో కలిసి వనభోజన కార్యక్రమంలో పాల్గొని కొద్దిసేపు వారితో ఆత్మీయంగా గడిపారు. కార్తీక మాసంలో ఇలాంటి సామూహిక వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సోదరభావం, ఐక్యత, ఆత్మీయ అనుబంధాలు మరింత బలపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, ముత్త మహేష్,



మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, లైశెట్టి మల్లేశం, జంగిటి సంజీవ్, ప్రేమ్ చారి, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడ శ్రీనివాస్, డాక్టర్ మనోహర్, గంప మణికంఠ, హరీష్ తదితరులు ఉన్నారు.

నేడే "షైన్" స్కాలర్షిప్ టెస్ట్..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి,వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో... షైన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న షైన్ స్కాలర్షిప్ ఎలిజి బిలిటీ టెస్ట్ నవంబర్ 15, 2026 ఆదివారం నిర్వహించ నున్నట్లు కళాశాల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీ డియట్ విద్యలో ప్రతిభ ఆధారంగా స్కాలర్షిప్ లు అందించేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిం చడంతో పాటు, వారి విద్యా ప్రతిభను అంచనా వేసేందుకు ఈ పరీక్ష దోహదపడుతుందని తెలిపారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం 11-00 గం॥ల నుండి మ॥ 12-30 ని॥ల వరకు హనుమకొండ. బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాల సి.ఓ. క్యాంపస్లో నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. 10వ తరగతి చదువుతున్న మరియు పూర్తిచేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షైన్ విద్యా



సంస్థల చైర్మన్ కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. మరిన్నివివరాలు, రిజిస్ట్రేషన్ల కొరకు సంప్రదించండి.. 8886691970, 8886691973

పిల్లలకి అందమైన బాల్యాన్ని బహుమతిగా ఇవ్వడమే బాలల దినోత్సవం : డాక్టర్ అనితా రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బాలల దినోత్సవం హన్మకొండ లోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమములో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమం డలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ కల్మషం ఎరుగని మానసిక దివ్యాంగుల మధ్య బాలల దినోత్సవంలో పాల్గొనడం సంతోషముగా ఉందని అన్నారు, బాలల హక్కులను కాపాడటం అందరి భాధ్యత అని మానసిక దివ్యాంగుల పిల్లలకు అందరి పిల్లలకు ఉన్న హక్కులు వర్తిస్తాయని అన్నారు దేశ భవిష్యత్తు అయిన చిన్నారులకు అందమైన బాల్యాన్ని బహుమతి గా అందించాలని అన్నారు అదే నిజమైన బాలల



దినోత్సవం అన్నారు,ముఖ్యంగా తల్లి దండ్రులు పిల్లలకి సమయాన్ని కేటాయించాలని పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను చెప్పుకునేలా పిల్లలు పెరగా లన్నారు ,అనంతరం పిల్లలు డాన్సులు,పాటలతో అలరిం చారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సుచరిత , రాజేందర్ రెడ్డి, వసుధ ,హరిత భార్గవి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా శనివారం సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,ఎస్టీ మోర్చా అధ్యక్షులు మానుపటి బాలకృష్ణ, తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే హక్కు ఉందని, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com